జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ప్రజాజ్యోతి
తెలుగు దిన పత్రిక

On this National Press Day

Our Newspaper reiterates its commitment to free, fair and ethical journalism.

November 16, 2026

రంగారెడ్డి | సోమవారం 16 నవంబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 112 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail : prajajyothidaily@gmail.com

అక్రమ మద్యం విక్రయాలపై ఫ్యూచర్ సిటీ పోలీసుల ఉక్కుపాదం





పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా

కొత్త పింఛన్లు 4.63 లక్షలు

లబ్ధిదారుల్లో అత్యధికంగా వితంతువులు 2.77లక్షలు, దివ్యాంగులు లక్ష మంది

ఈ నెల 19న లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమకు ప్రభుత్వం ఏర్పాట్లు

ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా నగదు బదిలీకి శ్రీకారం

హైదరాబాద్: చేయూత సామాజిక పింఛన్ పథకం ఆశావహులకు శుభవార్త. కార్యాలయాల్లో ఏళ్లుగా నిరీక్షిస్తున్న 'చేయూత' దరఖాస్తులకు ప్రభుత్వం మోక్షం కల్పించింది. రాష్ట్రంలో కొత్తగా 4,63,857 మందికి పింఛన్లు మంజూరు చేసింది. ఈ నెల 19న పింఛన్ సొమ్మును లబ్ధిదారుల వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేయనుంది. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఈ నగదు బదిలీ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. కొత్త పింఛన్ల నగదు బదిలీకి ఇప్పటికే ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. ఇందుకు అవసరమైన అదనపు బడ్జెట్‌ను కూడా ప్రభుత్వం మంజూరు చేసింది. నగదు బదిలీ ప్రక్రియను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలోని సెర్ప్ యంత్రాంగం పర్యవేక్షిస్తోంది.

వితంతువులే అత్యధికం: కొత్తగా పింఛన్లు మంజూరైన వారిలో వితంతువులు సగానికి పైగా ఉన్నారు. మొత్తంగా 4,63,857 మందికి కొత్తగా పింఛన్లు మంజూరు కాగా, వారిలో వితంతువులు 2,77,894 మంది, దివ్యాంగులు 1,00,224 మంది, ఒంటరి మహిళలు 53,844 మంది, గీత కార్మికులు 27,444 మంది, చేనేత కార్మికులు 4,451 మంది ఉన్నారు. అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రముఖుల చేతుల మీదుగా ఈ పత్రాలను అందజేస్తున్నారు.

అర్హులైన పేదలు, మహిళలు, దివ్యాంగులు, చేనేత, గీత కార్మికులకు సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. కొత్తగా మంజూరైన పింఛన్లను ఎలాంటి జాప్యం లేకుండా అందించేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు.

ఈ నెల 19న లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ కానుండటంతో కొత్తగా పింఛన్లు పొందుతున్న 4.63 లక్షల కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించనుందని, మంజూరు పత్రాల పంపిణీతో పాటు నగదు బదిలీని కూడా నిరీ?ణత తేదీనే పూర్తి చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి



అబ్దుల్లాపూర్ మెట్టు/ నవంబర్ 15 (ప్రజాజ్యోతి) విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారిలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి, అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దడమే నారాయణ విద్యాసంస్థల లక్ష్యమని దిల్‌సుఖ్‌నగర్ జోన్ ఏజీఎం హేమాంబర్ తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంతో పాటు వారిలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించేలా నారాయణ పాఠశాల యాజమాన్యం వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతోందని పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీల్లో రజత పతకం సాధించిన సిద్ధాపూర్

జాతీయ స్థాయి పోటీలకు

మరో అడుగు దూరంలో రియా వర్షిక రెడ్డి



కొత్తూరు నవంబర్ 15 (ప్రజా జ్యోతి) కొత్తూరు సిద్ధాపూర్ గ్రామానికి చెందిన చిన్నారి నల్లవోలు రియా వర్షిక రెడ్డి రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీల్లో రజత పతకం సాధించి ప్రతిభ చాటింది. శంషాబాద్‌లోని ఏకలవ్య పాఠశాలలో యూకేజీ చదువుతున్న రియా వర్షిక రెడ్డి, హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో 4--6 సంవత్సరాల విభాగంలో మూడో స్థానం సాధించి రజత పతకాన్ని అందుకుంది. ఈ విజయంతో జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనే దిశగా మరో అడుగు ముందుకు వేసింది. చిన్న వయసులోనే క్రీడలపై ఆసక్తి కనబరుస్తూ ప్రతిభను చాటిన రియా వర్షిక రెడ్డిపై గ్రామస్థులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బ్రెయిన్ స్ట్రోక్ నివారణకు ముందస్తు జాగ్రత్తలు అవసరం



మధుయాష్కి గౌడ్

ఎల్బీనగర్ నవంబర్ 15 (ప్రజాజ్యోతి) బ్రెయిన్ స్ట్రోక్ నివారణకు ముందస్తు ఆరోగ్య జాగ్రత్తలు, వ్యాయామం, సరైన ఆహారపు అలవాట్లతో బ్రెయిన్ స్ట్రోక్‌ను నివారించవచ్చని ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ అన్నారు. బ్రెయిన్ స్ట్రోక్‌పై అవగాహన కల్పించేందుకు ఇండియన్ సొసైటీ ఫర్ బ్రెయిన్ స్ట్రోక్ ప్రివెన్షన్ ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్డులో నిర్వహించిన 5కే రన్‌ను ఆయన జెండా ఊపి ప్రారంభించారు.



అక్రమ మద్యం విక్రయాలపై ఫ్యూచర్ సిటీ పోలీసుల ఉక్కుపాదం -- శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 8 కేసులు నమోదు, 42 లీటర్ల మద్యం స్వాధీనం

ఇన్‌స్పెక్టర్ శ్రీ జి. రుద్వీర్ కుమార్



శంకర్‌పల్లి నవంబర్ 14 (ప్రజా జ్యోతి)అక్రమ మద్యం విక్రయాలపై ఫ్యూచర్ సిటీ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పర్వేద గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం అందుకున్న శంకర్‌పల్లి ఎస్‌హెచ్‌ఓ, ఇన్‌స్పెక్టర్ శ్రీ జి. రుద్వీర్ కుమార్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ఏకకాలంలో ఎనిమిది అక్రమ బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఎనిమిది కేసులు నమోదు చేసి, వివిధ బ్రాండ్లకు చెందిన 141 మద్యం సీసాలను (సుమారు 42 లీటర్లు) స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా కిరాణా దుకాణాలు, జనరల్ స్టోర్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో అక్రమంగా మద్యం నిల్వ చేసి, అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ సందర్భంగా శంకర్‌పల్లి ఎస్‌హెచ్‌ఓ శ్రీ జి. రుద్వీర్ కుమార్ మాట్లాడుతూ, “అక్రమ బెల్ట్ షాపులు అనేక కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నాయి. మద్యం సులభంగా అందుబాటులో ఉండటంతో పలువురు మద్యానికి బానిసలై ఆర్థిక సమస్యలు, కుటుంబ కలహాలకు కారణమవుతున్నారు. మద్యానికి బానిసైన కొందరు నేరాలకు కూడా పాల్పడుతూ తమ కుటుంబాలను తీవ్ర ఇబ్బందుల్లోకి నెడుతున్నారు. ఇటువంటి దాడుల ద్వారా కుటుంబాలను కాపాడటంతో పాటు సురక్షితమైన సమాజాన్ని నిర్మించడమే మా లక్ష్యం” అని తెలిపారు. అక్రమ మద్యం దుకాణాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, పదేపదే ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం మరింత కఠినంగా వ్యవహరిస్తామని ఎస్‌హెచ్‌ఓ హెచ్చరించారు. తమ ప్రాంతాల్లో ఎక్కడైనా అక్రమ మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి పోలీసులకు సమాచారం అందించాలని ఫ్యూచర్ సిటీ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి



అబ్దుల్లాపూర్ మెట్/ నవంబర్ 15 (ప్రజాజ్యోతి) విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారిలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి, అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దడమే నారాయణ విద్యాసంస్థల లక్ష్యమని దిల్‌సుఖ్‌నగర్ జోన్ ఏజీఎం హేమాంబర్ తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంతో పాటు వారిలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించేలా నారాయణ పాఠశాల యాజమాన్యం వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతోందని పేర్కొన్నారు.వనస్థలిపురంలోని నారాయణ ఈ-టెక్నో అండ్ ఒలింపియాడ్ స్కూల్ బ్రాంచ్‌లో నిర్వహించిన ఈ-చాంప్స్ స్పోర్ట్స్ మీట్ -- నారాయణ ప్రీమియర్ లీగ్ (ఎన్‌పీఎల్) క్రీడా సంబరాలు అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఏజీఎం హేమాంబర్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదుగుతారని తెలిపారు. గెలుపోటములను సమానంగా స్వీకరించే మనస్తత్వం, జట్టుగా పనిచేసే తత్వం క్రీడల ద్వారానే అలవడుతుందని వివరించారు. విద్యార్థులలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు పాఠశాల యాజమాన్యం నిరంతరం కృషి చేస్తోందన్నారు.పాఠశాల ప్రిన్సిపాల్ కుముదవల్లి మాట్లాడుతూ నారాయణ విద్యాసంస్థలపై నమ్మకంతో తమ పిల్లలను పాఠశాలలో చేర్పిస్తున్న తల్లిదండ్రుల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడమే తమ ప్రధాన బాధ్యతని తెలిపారు. విద్యార్థులకు పుస్తకాల్లోని విద్యతో పాటు జీవితంలో అవసరమైన నైపుణ్యాలు, క్రీడా స్ఫూర్తి, క్రమశిక్షణను అందించేందుకు నూతన కార్యక్రమాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థిలోని ప్రత్యేక ప్రతిభను గుర్తించి, వారికి తగిన అవకాశాలు కల్పిస్తూ విద్యా, క్రీడా రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకునేలా ప్రోత్సహిస్తామని తెలిపారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ క్రీడా సంబరాల్లో భాగంగా రన్నింగ్, రిలే రేస్, ఖో-ఖో, కబడ్డీ, డాడ్జ్‌బాల్, త్రోబాల్, చెస్, క్యారమ్స్ తదితర పోటీలను నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించారు. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మెడల్స్, మెమెంటోలు, సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరినీ అతిథులు ప్రత్యేకంగా ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవి ప్రసాద్, ఆర్ అండ్ డీ హెడ్ శివరంజని, మహేశ్వరి, ఈ-చాంప్స్ కోఆర్డినేటర్ గాయత్రి, వైస్ ప్రిన్సిపాల్ సుమ, జోనల్ కోఆర్డినేటర్ నరేష్, డీన్ రామలింగం, శ్రీదేవి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రీడలు, వ్యక్తిత్వ వికాసానికి ప్రాధాన్యతనిస్తూ నారాయణ విద్యాసంస్థలు చేపడుతున్న కార్యక్రమాలు తల్లిదండ్రుల్లో విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా కొనసాగుతున్నాయి.

సీసీఐ సిమెంట్ పరిశ్రమకు బొగ్గు సరఫరాలో అంతరాయం

వారం రోజులుగా నిలిచిపోయిన సిమెంట్ ఉత్పత్తులు

ఆందోళనలో కార్మికులు ఉద్యోగులు

ఎంపీ ని కలిసిన సీసీఐ కార్మిక సంఘాల నాయకులు







తాండూరు నవంబర్ 15 ప్రజాజ్యోతి :-వికారాబాద్ జిల్లా తాండూరు మండ లం కరణ్ కోట్ గ్రామ సమీపంలోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సి సి ఐ) పరిశ్రమకు కష్టాలు మొదలయ్యాయి.గత వారం రోజులుగా సింగరేణి బొగ్గు గనుల నుండి రావలసిన బొగ్గు సరఫరాలో అంతరాయం ఏర్పడడంతో సిమెంట్ ఉత్పత్తులు కూడ పూర్తిగా నిలిచిపోయినట్లు అక్కడికి కార్మికులు, ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.దీంతో రోజు రోజుకు సిసిఐ సిమెంట్ పరిశ్రమ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోందని ఆవేదన వ్యక్తపరిస్తున్నారు. సిమెంటు తయారీకి అవసరమైన బొగ్గు నిల్వలు లేకపోవడంతో ప్లాంట్ ను షట్‌డౌన్ చేసే పరిస్థితికి వచ్చిందని ఉద్యోగులు, కార్మికులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.పరిశ్రమ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్ సి సి ఎల్)నుంచి బొగ్గు అవసరమైనంత మేరకు సరఫరా లేకపోవడం, మరోవైపు గూడ్స్ రైల్ వ్యాగన్ల కొరత కూడా పరిశ్రమ కార్యకలాపాలకు ఆటంకంగా కల్గించినట్లు కార్మిక వర్గాల ద్వారా తెలుస్తుంది.ఇట్టి విషయంపై సానుకూలంగా స్పందించిన సీసీఐ యాజమాన్యం గత 15 రోజుల క్రితమే రైల్వే శాఖ అనుమతులకు సంబంధించి ముందస్తుగానే అడ్వాన్స్ గా అవసరమైన ఆర్థిక వనరులను విడుదల చేసినట్లు చెప్పారు. సంబంధిత రైల్వే సంస్థ చైర్మన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడి), ఇతర రైల్వే అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నప్పటికీ ఎలాంటి సానుకూల స్పందన రావడం లేదనే సంకేతాలు వచ్చినట్లు తెలిపారు.ఇదే పరిస్థితి మరికొంతకాలం కొనసాగితే పరిశ్రమ మనుగడకే ప్రమాదం ఏర్పడుతుందని యూనియన్ ప్రతినిధులు వంశీకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోనే ప్రభుత్వ రంగ సంస్థలైన సిసిఐ కంపెనీని రక్షించడం కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కస్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, చేవెళ్ళ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డిలు స్పందించాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు. కంపెనీలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, కార్మికులు వారి జీవనోపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తపరిచారు.

ఇచ్చిన హామీప్రకారం

రూ. 10. 116అందించిన సర్పంచ్ ఉద్దా ల లలితా జైపాల్

మోమిన్ పేట్ నవంబర్(15) (ప్రజా జ్యోతి) సయ్యద్ అల్లిపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వివాహ కార్యక్రమానికి10. పదివేల 116 రూపాయలను ఆదివారంనాడు మోమిన్ పేట మండల సయ్యద్ అల్లీ పూర్ గ్రామ సర్పంచ్ ఉద్దా ల లలితా జైపాల్ అందజేశారు సయ్యద్ అల్లి పూర్ గ్రామానికి చెందిన తెలుగు మల్లయ్య లక్ష్మీ దంపతుల కుమారునివివాహ శుభకార్యము మోమిన్ పేట్ రాయల్ ఫంక్షన్ హాల్ లో వివాహ శుభకార్యక్రమం కు హాజరైఇచ్చిన మాటకు నిలబెట్టుకొని ఆర్థిక సాయం అంద చేసి వధూవరులను ఆశీర్వదించారు ఈ సందర్భంగా మన గ్రామానికి ఇలాంటిసేవా భావం కలిగిన సర్పంచ్ ఉద్దాలా లలిత జైపాల్ ఉండడం గర్వకారణమని గ్రామస్తులు పేర్కొన్నారు సర్పంచ్ చూపిన మానవతం అందరినీ ఆకట్టుకుంది వివాహానికి హాజరైన అందరూ సర్పంచ్ ను సన్మానించిఅభినందించారు



ఈ కార్యక్రమంలో నారాయణరెడ్డి మైపాల్ రెడ్డి జైపాల్ రెడ్డి మధుసూదన్ రెడ్డి డైరెక్టర్ వెంకటరెడ్డి వార్డు సభ్యులు లక్ష్మికాంత్ రెడ్డి ముకుంద రెడ్డి విఠల్ రెడ్డి చంద్రయ్య బలవంత్ రాజు గోపాల్ సురేష్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు

తాడ్‌బండ్‌లో వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ

అయ్యప్ప నామస్మరణతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న కేపీ బాంక్వెట్స్



బోయిన్ పల్లి, నవంబర్ 15 (ప్రజా జ్యోతి): సికింద్రాబాద్ తాడ్‌బండ్‌లోని నూతనంగా నిర్మించిన కేపీ బాంక్వెట్స్‌లో వీసంశెట్టి ప్రేమ్ సాగర్, వీసంశెట్టి కృష్ణవేణి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. సాత్విక్ స్వామి చేతుల మీదుగా పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా సుదర్శన్ భజన బృందం ఆలపించిన అయ్యప్ప స్వామి భక్తిగీతాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అయ్యప్ప నామస్మరణ, భజనలతో కేపీ బాంక్వెట్స్ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.ఈ సందర్భంగా వీసంశెట్టి ప్రేమ్ సాగర్ మాట్లాడుతూ.. అయ్యప్ప స్వామి దివ్య ఆశీస్సులతో దేశ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.ప్రతి ఒక్కరి జీవితంలో శాంతి, సంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.భక్తుల సందడితో అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం కన్నుల పండువగా సాగింది.

గొలుసు దొంగల అరెస్టు.. బంగారం రికవరీ.!

అపరిచితుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి!

ఇబ్రహీంపట్నం ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డి..



ఇబ్రహీంపట్నం నవంబర్ 15 ప్రజాజ్యోతి: ఇద్దరు గొలుసు దొంగలను రెండు రోజుల్లోనే పట్టుకొని, చోరీకి గురైన 3 తులాల బంగారు పుస్తెల తాడును రికవరీ చేసిన ఇబ్రహీంపట్నం పోలీసులు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో రోడ్డుపై ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న ఒక మహిళను లక్ష్యంగా చేసుకొని, ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చి ఆమె మెడపై కొట్టి, మెడలో ఉన్న 3 తులాల బంగారు పుస్తెల తాడును బలవంతంగా లాక్కొని అక్కడి నుంచి పరారయ్యారు. ఈ ఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన ఇబ్రహీంపట్నం ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డి, తన క్రైమ్ సిబ్బందితో కలిసి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, సాంకేతిక ఆధారాలు ఇతర సమాచారాన్ని సేకరిస్తూ చాకచక్యంగా దర్యాప్తు నిర్వహించారు. ఈ క్రమంలో నేరం జరిగిన కేవలం రెండు రోజుల్లోనే ఇద్దరు నిందితులను పట్టుకున్నారు. నిందితుల వద్ద నుండి బాధితురాలికి చెందిన చోరీకి గురైన 3 తులాల బంగారు పుస్తెల తాడును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించడం జరిగింది. ఈ కేసును తక్కువ సమయంలోనే ఛేదించి, బాధితురాలి సొత్తును పూర్తిగా రికవరీ చేసిన ఇబ్రహీంపట్నం ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డిని, క్రైమ్ సిబ్బంది యాదగిరి, రాజు, బాబు రావు, చంద్రశేఖర్, మధులను, పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు.

బోయిన చెరువు బతుకమ్మ కుంటలో ఘనంగా ఛత్ పూజ వేడుకలు

సంప్రదాయాలు, సంస్కృతి, ఐకమత్యానికి ప్రతీక ఛత్ పూజ

ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్





బోయిన్ పల్లి, నవంబర్ 15.(ప్రజా జ్యోతి): బోయిన్‌పల్లి బీహార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బోయిన చెరువు బతుకమ్మ కుంటలో ఛత్ పూజ వేడుకలను బీహార్ సోదరులు, అసోసియేషన్ కమిటీ సభ్యులు కలిసికట్టుగా అత్యంత వైభవంగా నిర్వహించారు.సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ హాజరై ఛత్ పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీహార్ సోదరులకు ఛత్ పూజ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఛత్ పూజ వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మన సంప్రదాయాలు, సంస్కృతి, ఐకమత్యానికి ప్రతీకలని పేర్కొన్నారు. వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సంప్రదాయాలను గౌరవిస్తూ ఇలాంటి పండుగలను కలిసికట్టుగా జరుపుకోవడం వల్ల సమాజంలో సోదరభావం, ఐక్యత మరింత బలపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో బీహార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరి రామ్ సింగ్, వైస్ ప్రెసిడెంట్ ఉత్తం యాదవ్, వినోద్ గుప్తా, సుభాష్ యాదవ్, దశరథ్ యాదవ్, రన్బీర్ యాదవ్, నరేందర్ యాదవ్ తదితర కమిటీ సభ్యులు, బీహార్ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భరద్వాజ్ కాలనీ నూతన కమిటీ మర్యాదపూర్వక భేటీ

కాలనీ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తా.. 15వ వార్డు కౌన్సిలర్ అప్పాల సంధ్య సురేష్ యాదవ్

2026--2028 వరకు నూతన కమిటీ ఎన్నిక.. అభివృద్ధే ప్రధాన లక్ష్యం

మొయినాబాద్: నవంబర్ 14 (ప్రజా జ్యోతి) మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని భరద్వాజ్ కాలనీ అభివృద్ధి లక్ష్యంగా నూతన కమిటీని ఏర్పాటు చేశారు. కాలనీలో మౌలిక సదుపాయాల కల్పన, డ్రైనేజీ సమస్యల పరిష్కారం, రోడ్ల అభివృద్ధి, పారిశుద్ధ్యం, వీధి దీపాల ఏర్పాటు వంటి సమస్యలను పరిష్కరించడమే ప్రధాన లక్ష్యంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. 2026--2028 వరకు రెండేళ్ల పాటు కమిటీ పదవీకాలం కొనసాగనుంది. నూతన కమిటీ అధ్యక్షుడిగా పి. మల్లేష్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా సయ్యద్ సలీం, డిప్యూటీ ఉపాధ్యక్షుడిగా కె. నరసింహులు, ప్రధాన కార్యదర్శిగా గఫూర్ షేక్, సహాయ ప్రధాన కార్యదర్శిగా మీనయ్య, సంయుక్త కార్యదర్శిగా రమేష్, డిప్యూటీ సంయుక్త కార్యదర్శిగా ఆనంద్, కమిటీ వర్కింగ్ ఇన్‌చార్జిగా బి. కుమార్, కోశాధికారిగా కె. శ్రీకాంత్, సహాయ కోశాధికారి, కమ్యూనికేషన్ ఇన్‌చార్జిగా ఎ. వెంకట్, ఆర్గనైజేషన్ సెక్రటరీగా జైపాల్ రెడ్డి, సహాయ ఆర్గనైజేషన్ సెక్రటరీలుగా జహంగీర్, రవిరాజ్ ఎన్నికయ్యారు. నూతన కమిటీ అధ్యక్షుడు పి. మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు మొయినాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ దుబ్బ సోనియా దర్శన్, 15వ వార్డు కౌన్సిలర్ అప్పాల సంధ్య సురేష్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు తదితర సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.

ఈ సందర్భంగా కౌన్సిలర్ అప్పాల సంధ్య సురేష్ యాదవ్ మాట్లాడుతూ.. ఇప్పటికే తన సొంత నిధులతో భరద్వాజ్ కాలనీలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా తన వంతు సహకారం అందిస్తూ కాలనీని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అధ్యక్షుడు పి. మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ.. కాలనీ ప్రజలు మరోసారి తనపై నమ్మకం ఉంచి రెండోసారి అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులు, సలహాదారులు, కాలనీ ప్రతినిధులు



పాల్గొన్నారు.

యాసంగిలో వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

కూరగాయలు, పశుగ్రాసం సాగుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహం

ఈ నెల 16లోపు రైతులు వివరాలు అందించాలి.. మండల వ్యవసాయ అధికారి అనురాధ

మొయినాబాద్: నవంబర్ 15 (ప్రజా జ్యోతి) ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులు, భూగర్భ జలాలు తగ్గుతున్న నేపథ్యంలో యాసంగి సీజన్‌లో వరి పంటకు బదులుగా కూరగాయలు, పశుగ్రాసం సాగు చేయాలని మండల వ్యవసాయ అధికారి పి. అనురాధ రైతులకు విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ ప్రిన్సిపల్ సెక్రటరీ, వ్యవసాయ శాఖ డైరెక్టర్, ఉద్యానవన శాఖ కమిషనర్ ఈ నెల 14న జారీ చేసిన సంయుక్త ఆదేశాల మేరకు మొయినాబాద్ మండలంలో ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. కూరగాయలు, పశుగ్రాసం సాగు చేయాలనుకునే రైతులు ఈ నెల 16వ తేదీ సోమవారం లోపు తమ వివరాలను గ్రామ పంచాయతీ కార్యదర్శి లేదా వార్డు అధికారుల ద్వారా సంబంధిత క్లస్టర్ ఏఈఓలకు అందజేయాలని సూచించారు. రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్, ఫోన్ నంబర్‌తో పాటు సాగు చేయదలచిన పంట విస్తీర్ణం, కూరగాయ విత్తనాలు, డ్రిప్, మల్చింగ్ షీట్ అవసరాల వివరాలను సమర్పించాలన్నారు.అలాగే ఒకేచోట 25 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేసే రైతులు సామూహిక సోలార్ ఫెన్సింగ్ కోసం నమోదు చేసుకోవాలని కోరారు. దీని ద్వారా అడవి పందులు, కోతుల బెడదను నివారించవచ్చన్నారు. సకాలంలో దరఖాస్తు చేసుకున్న రైతుల వివరాలను మాత్రమే ఎల్‌నినో యాక్షన్ ప్లాన్ యాసంగి-2026లో ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. మొయినాబాద్ క్లస్టర్ ఏఈఓ దీనా (6305920249), కేతిరెడ్డిపల్లి క్లస్టర్ ఏఈఓ కె. శ్రీనివాస్ (6305920250)లను సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అనురాధ కోరారు.



రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీల్లో రజత పతకం సాధించిన సిద్ధాపూర్ చిన్నారి

జాతీయ స్థాయి పోటీలకు మరో అడుగు దూరంలో రియా వర్షిక రెడ్డి

కొత్తూరు నవంబర్ 15 (ప్రజా జ్యోతి) కొత్తూరు సిద్ధాపూర్ గ్రామానికి చెందిన చిన్నారి నల్లవోలు రియా వర్షిక రెడ్డి రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీల్లో రజత పతకం సాధించి ప్రతిభ చాటింది. శంషాబాద్‌లోని ఎకలవ్య పాఠశాలలో యూకేజీ చదువుతున్న రియా వర్షిక రెడ్డి, హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో 4--6 సంవత్సరాల విభాగంలో మూడో స్థానం సాధించి రజత పతకాన్ని అందుకుంది.ఈ విజయంతో జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనే దిశగా మరో అడుగు ముందుకు వేసింది. చిన్న వయసులోనే క్రీడలపై ఆసక్తి కనబరుస్తూ ప్రతిభను చాటిన రియా వర్షిక రెడ్డిపై గ్రామస్థులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రియా వర్షిక రెడ్డి తల్లిదండ్రులు డాక్టర్ సౌజన్య, నరేందర్ రెడ్డిలు తమ కుమార్తె సాధించిన విజయంపై ఆనందం వ్యక్తం చేశారు. చిన్నారి



మరిన్ని విజయాలు సాధించి జాతీయస్థాయిలోనూ రాణించాలని



పలువురు ఆకాంక్షించారు.

బ్రెయిన్ స్ట్రోక్ నివారణకు ముందస్తు జాగ్రత్తలు అవసరం





మధుయాష్కి గౌడ్

ఎల్బీనగర్ నవంబర్ 15 (ప్రజా జ్యోతి) బ్రెయిన్ స్ట్రోక్ నివారణకు ముందస్తు ఆరోగ్య జాగ్రత్తలు, వ్యాయామం, సరైన ఆహారపు అలవాట్లతో బ్రెయిన్ స్ట్రోక్‌ను నివారించవచ్చని ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ అన్నారు. బ్రెయిన్ స్ట్రోక్‌పై అవగాహన కల్పించేందుకు ఇండియన్ సొసైటీ ఫర్ బ్రెయిన్ స్ట్రోక్ ప్రివెన్షన్ ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్డులో నిర్వహించిన 5కే రన్‌ను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఒత్తిడికి దూరంగా ఉంటూ, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం విజేతలకు బహుమతులు, పతకాలు అందజేశారు.

అయ్యప్ప స్వాముల అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్

. అన్నదానం మహా పుణ్యకార్యం.. నిర్వాహకులను అభినందించిన ఎమ్మెల్యే



బోయిన్ పల్లి, నవంబర్ 15 (ప్రజా జ్యోతి): బొల్లారం పరిధిలోని గంగాపుత్ర సంఘం సమీపంలో ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద శ్రీ సాయి అన్నదాన సేవా సమితి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాముల కోసం నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ అయ్యప్ప స్వాముల మధ్య భిక్ష స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదం అందిస్తున్న నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని, భక్తిభావంతో ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. సమాజంలో సేవాభావం, ఆధ్యాత్మిక చింతన పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలకు తన ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న శ్రీ సాయి అన్నదాన సేవా సమితి సభ్యులకు ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

రామంతాపూర్ చిన్న చెరువు వద్ద భక్తిశ్రద్ధలతో ఛఠ్ పూజ

అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





ఉప్పల్,నవంబర్ 15,(ప్రజాజ్యోతి) రామంతాపూర్ డివిజన్ పరిధిలోని చిన్న చెరువు వద్ద ఉత్తర భారతీయుల సంప్రదాయ, ఆధ్యాత్మిక పండుగ అయిన పవిత్ర ఛఠ్ పూజ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతోసంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యంగా హాజరై భక్తులతో కలిసి ఛఠ్ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూర్య భగవానుడికి భక్తులు సమర్పించిన ప్రత్యేక పూజలు, పాల్గొని పూజా కార్యక్రమాలను తిలకించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూఛఠ్ పూజ అనేది ప్రకృతికి, సూర్య భగవానుడికి కృతజ్ఞతలు తెలిపే గొప్ప ఆధ్యాత్మిక పండుగ అని పేర్కొన్నారు. భక్తులు ఎంతో నియమనిష్ఠలతో ఉపవాస దీక్షలు చేపట్టి సూర్య భగవానుడిని ఆరాధించడం ఈ పండుగ ప్రత్యేకత అని తెలిపారు. ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ఉప్పల్ నియోజకవర్గం లో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు అన్ని పండుగలను, సంప్రదాయాలను ఐకమత్యంతో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. భిన్న సంస్కృతులు, భాషలు, సంప్రదాయాలు ఉన్నప్పటికీ అందరం కలిసిమెలిసి ఉండటమే మన సమాజ ఐక్యతకు నిదర్శనమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఛఠ్ పూజ నిర్వాహకులు, స్థానిక నాయకులు,ఉత్తర భారతీయ సోదరులు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

కులం పేరుతో దూషించడం సరికాదు





దౌల్తాబాద్ నవంబర్, 15(ప్రజాజ్యోతి): దౌల్తాబాద్ మండలం లోని కుప్పగిరి దళిత మాజీ సర్పంచ్ హరికృష్ణపై స్థానిక కాంగ్రెస్ నేత కులం పేరుతో దూషించి అవమానపరిచి అసభ్య పదవిజాలంతో దూషించిన సందర్భంగా దౌల్తాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపి అంబేద్కర్ విగ్రహంకు వినతి పత్రం అందజేశారు,అనంతరం పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ నేత పై సుమాటోగా కేసు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల భవనాన్ని నేలమట్టం చేసి కబ్జాకు ప్రయత్నిస్తున్నారని, మాజీ సర్పంచ్ మీడియా సమావేశం నిర్వహించి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలంటూ అధికారులకు తెలియజేశారు, సమాచారం తెలుసుకున్న స్థానిక కాంగ్రెస్ నేత సాయంత్రం ఒక దళిత మాజీ సర్పంచ్ పై పరుష పదజాలంతో దూషించడం సరికాదన్నారు, వెంటనే మాజీ సర్పంచ్ హరికృష్ణకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు, లేనిపక్షంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తామని తెలిపారు,ఈ కార్యక్రమం లో కొడంగల్ నియోజకవర్గ బిస్పి ఇంచార్జ్ యు రమేష్ బాబు,మాజీ జడ్పీటీసీ కోట్ల మహిపాల్,మాజీ జడ్పీటీసీ పకీరుప్ప,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భీములు,మాజీ సర్పంచ్ శిరీష రమేష్,మహిపాల్,నర్సింలు, ఎర్రన్ పల్లి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ అశోక్, వీరేందర్,శ్రీనివాస్,అర్ మహేష్ కుమార్, అంబేద్కర్ సంఘుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన జడ్పీహెచ్ఎస్ సాల్వీడ్ పాఠశాల విద్యార్థి లావణ్య

కుల్కచర్ల మండలం నవంబర్ 15 (ప్రజా జ్యోతి)



కుల్కచర్ల మండల కేంద్రంలోఈ నెల 13.14.15 తారీఖున సంగారెడ్డి జిల్లా హద్నూర్ మండలం దౌల్తాబాద్ గ్రామంలో జరిగిన రాష్ట్రస్థాయి వాలీబాల్ యూ బి14 బాలికల విభాగంలో జరిగిన వాలీబాల్ పోటీలలో కుల్కచర్ల మండలం జడ్.పి.హెచ్.ఎస్ సాల్వీడ్ పాఠశాలకు చెందిన కాట్రావత్ లావణ్య, జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు తెలంగాణ రాష్ట్రం తరఫున ఎంపికవటం జరిగింది. ఈనెల.22.23 24 వ తేదీలలో మహారాష్ట్ర లోని షిరిడీలో జరిగే జాతీయస్థాయి వాలీబాల్ పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరఫున ఆడనుంది లావణ్య వాలీబాల్ పోటీలకు ఎంపికవటం పట్ల పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు చెన్నకేశవులు గా కృషి అమ్మాయి ప్రతిభ సాల్వీడ్ పాఠశాలకు గర్వకారణం అని వికారాబాద్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఖాజా సార్, సంతోషం వ్యక్తం చేశారు.

ఘనంగా ముగిసిన దారూర్ జాతర మహోత్సవాలు

వివిధ రాష్ట్రాల నుంచి భారీగా తరలివచ్చిన భక్తజన సందోహం





దారూర్ నవంబర్ 15 (ప్రజా జ్యోతి) వికారాబాద్ జిల్లా దారూర్‌లో నిర్వహించిన జాతర మహోత్సవాలు ఆదివారంతో ఘనంగా ముగిశాయి. మూడు రోజుల పాటు జరిగిన ఈ జాతర ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా కొనసాగాయి. తెలంగాణతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో జాతర ప్రాంగణం జనసందోహంతో కిక్కిరిసిపోయింది. జాతర సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. హైదరాబాద్‌తో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సేవా బృందాలు, పాఠశాలల ప్రతినిధులు జాతరలో పాల్గొని తమ సేవలను అందించారు. భక్తుల రాకతో జాతర ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది.వివిధ ప్రాంతాల ప్రజలు ఒకే చోట చేరడంతో జాతర ఐక్యతకు, భక్తిభావానికి ప్రతీకగా నిలిచింది. నిర్వాహకులు చేపట్టిన ఏర్పాట్లతో జాతర మహోత్సవాలు విజయవంతంగా ముగిశాయి. ఆదివారం ముగింపు కార్యక్రమంతో జాతర ఉత్సవాలకు తెరపడింది.

ఉప్పల్ నల్లచెరువు వద్ద భక్తిశ్రద్ధలతో ఛఠ్ పూజ





ఉప్పల్,నవంబర్ 15,(ప్రజాజ్యోతి) ఉప్పల్ డివిజన్ పరిధిలోని నల్లచెరువు వద్ద ఉత్తర భారతీయుల సంప్రదాయ, ఆధ్యాత్మిక పండుగ అయిన పవిత్ర ఛఠ్ పూజ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు,ఈ సందర్భంగా సూర్య భగవానుడికి భక్తులు సమర్పించిన ప్రత్యేక పూజలు, పాల్గొని పూజా కార్యక్రమాలను తిలకించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఛఠ్ పూజ అనేది ప్రకృతికి, సూర్య భగవానుడికి కృతజ్ఞతలు తెలిపే గొప్ప ఆధ్యాత్మిక పండుగ అని పేర్కొన్నారు. భక్తులు ఎంతో నియమనిష్ఠలతో ఉపవాస దీక్షలు చేపట్టి సూర్య భగవానుడిని ఆరాధించడం ఈ పండుగ ప్రత్యేకత అని తెలిపారు. ప్రజలందరి జీవితాల్లో సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ఉప్పల్ నియోజకవర్గం లో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు అన్ని పండుగలను, సంప్రదాయాలను ఐకమత్యంతో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. భిన్న సంస్కృతులు, భాషలు, సంప్రదాయాలు ఉన్నప్పటికీ అందరం కలిసిమెలిసి ఉండటమే మన సమాజ ఐక్యతకు నిదర్శనమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఛఠ్ పూజ నిర్వాహకులు, స్థానిక నాయకులు,ఉత్తర భారతీయ సోదరులు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న 11వ వార్డు కౌన్సిలర్ మద్యపాగు మహేష్

కళ్యాణ లక్ష్మి భరోసా కింద రూ.25 వేల చెక్కు అందజేత



మొయినాబాద్: నవంబర్ 15 (ప్రజా జ్యోతి) ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజలకు అండగా నిలుస్తూ 11వ వార్డు కౌన్సిలర్ మద్యపాగు మహేష్ తన సేవాభావాన్ని చాటుకుంటున్నారు. వార్డు పరిధిలోని నడికూడ గ్రామానికి చెందిన గణేష్, మంజుల దంపతుల కుమార్తె వివాహం సందర్భంగా కళ్యాణ లక్ష్మి భరోసా కింద రూ.25,000 విలువైన చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మహేష్ మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం తన బాధ్యత అని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా ఉంటూ, వారికి అవసరమైన సమయంలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం సంతోషంగా ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు సంక్షేమ కార్యక్రమాలు అర్హులకు చేరేలా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. వివాహం సందర్భంగా ఆర్థిక సహాయం అందించిన కౌన్సిలర్ మద్యపాగు మహేష్‌కు గణేష్, మంజుల కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బి ఆర్ ఎస్ పార్టీలో చేరిన ప్రదీప్ రావు ఆయన సతీమణి డి. రజినీరావు





ఉప్పల్,నవంబర్ 15, (ప్రజాజ్యోతి): ఉప్పల్ నియోజకవర్గం కళ్యాణపురికి చెందిన డి. రాజినీరావు తెలంగాణ జాగృతి పార్టీ (టీఆర్ఎస్)పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆమెకు బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, గంధం నాగేశ్వర్ రావు , సంపత్ రావు కుమార స్వామి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జ్ఞాపకశక్తిలో కరుణ్ గోపకుమార్‌కు మూడు ప్రపంచ రికార్డులు



హైదరాబాద్, నవంబర్ 15 (ప్రజా జ్యోతి) : బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన బాలోత్సవ్–2026 వేడుకల్లో కేరళకు చెందిన బాల మేధావి మాస్టర్ కరుణ్ గోపకుమార్ మూడు ప్రపంచ రికార్డులను సొంతం చేసుకున్నాడు. వాహనాల రిజిస్ట్రేషన్ నంబర్లను గుర్తుంచుకొని చెప్పడంలో అసాధారణ ప్రతిభ కనబరిచినందుకు మూడు అంతర్జాతీయ రికార్డుల సంస్థలు అతడి ప్రతిభను గుర్తించాయి. భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని గ్లోబల్ ఈవెంట్స్, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బాలోత్సవ్–2026 వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రపంచ రికార్డుల నేషనల్ కోఆర్డినేటర్ లయన్ కె.వి.రమణారావు కరుణ్ గోపకుమార్ సాధించిన రికార్డులను ధృవీకరించారు. యూనివర్సల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, జీనియస్ గ్లోబల్ రికార్డ్స్, టాలెంట్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంస్థలు జారీ చేసిన రికార్డు ధృవీకరణ పత్రాలను దైవజ్ఞశర్మ, సినీనటి రాధిక, విజయదుర్గా భవానీ సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి గ్లోబల్ ఈవెంట్స్ తరఫున మెమెంటోలు, చిల్డ్రన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ప్రశంసా పత్రాలు, పాల్గొన్న ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రంగనాయకి, ఒడిపర్తి రాధిక, రెడ్డి బిల్లకంటి, సంధ్యా రాథోడ్, శాలెం రాయ్ తదితర గురువులు తమ శిష్య బృందాలతో నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి.

వెంకట్ రెడ్డి నగర్ గ్యార్వి వేడుక లో ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ యువ నాయకులు ఆకారపు అరుణ్ పటేల్





ఉప్పల్ ,నవంబర్ 15,(ప్రజాజ్యోతి) వెంకట్ రెడ్డి నగర్ లో షమీయుద్దీన్ మరియు వారి టీం ఆధ్వర్యంలో లోని నిర్వహించినటువంటి గ్యార్వి వేడుకకు ఉప్పల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ముఖ్యఅతిథిగా విచ్చేసినారు అన్నదానంలో పాల్గొనీ అందరికీ వడ్డించి గ్యార్వి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది ఈ కార్యక్రమంలో మైనారిటీ సోదరులు పొట్టేలు పరమేష్ శ్రీధర్ బాల్‌రాజ్ జాంగిర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ప్రభుత్వ చీఫ్ విప్ ఆశీస్సులు



చేవెళ్ల నవంబర్ 15(ప్రజా జ్యోతి): చేవెళ్లలోని పద్మావతి కన్వెన్షన్‌లో గుండాల గ్రామానికి చెందిన తిప్పని శివారెడ్డి కుమారుడు, మాజీ ఎంపీటీసీ తిప్పని కాంతారెడ్డి సోదరుడు తిప్పని క్రాంతిరెడ్డి, మైత్రిరెడ్డిల వివాహ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, బీజేపీ మండల అధ్యక్షుడు అత్తెల్లి అనంత్‌రెడ్డి, పాండురంగారెడ్డి, తిప్పని రాజశేఖర్‌రెడ్డి, అమీర్‌నాథ్‌రెడ్డి, వైభవ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బిసి సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఉప్పరి కిరణ్ కుమార్

నియామక పత్రం అందజేస్తున్న జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్,



పెద్దేముల్ నవంబర్ 15 ప్రజా జ్యోతి :- వికారాబాద్ జిల్లా బీసీ యువజన సంఘం అధ్యక్షుడిగా పెద్దేముల్ మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన ఉప్పరి కిరణ్ కుమార్ సాగర్ ను నియమించారు.ఆదివారం రోజు తాండూరు పట్టణ శివారులోని ఎస్ వి ఆర్ గార్డెన్ లో ప్రజాప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి సమావేశానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ నియామక పత్రాన్ని అందజేసినట్లు ఒక్క ప్రకటలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో బిసి సంఘం యువజన విభాగం జిల్లా అధ్యక్షుడుగా బాధ్యతలు అప్పగించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలిపారు. బీసీల అభివృద్ధి కోసం యువతను రాజకీయంగా, సామాజికంగా చైతన్యపరచడమే తన ప్రధాన లక్ష్యమని గుర్తు చేశారు. బీసీలు విద్య, ఉద్యోగం,రాజకీయం, ఆర్థిక రంగాలతో పాటు అన్ని విధాలుగా రాణించేలా తన వంతు కృషి చేస్తానన్నారు. బీసీల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతూ యువతకు మార్గనిర్దేశం చేస్తానన్నారు. జిల్లాలో బీసీ సంఘాన్ని

మరింత బలోపేతం చేస్తూ బీసీల ఐక్యత, అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు బిసి సంఘ సభ్యులు ఉన్నారు.

ఉప్పల్ మినీ శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

అలరించిన కూచిపూడి నృత్యం





ఉప్పల్, నవంబర్ 15,(ప్రజాజ్యోతి): ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం డాక్టర్ పూజల ప్రవీణ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో వినాయక కౌతం, జతిస్వరం, శివ కౌతం, రామ పట్టాభిషేకం, అష్టలక్ష్మి స్తోత్రం, దశావతార శబ్దం, అదివో అల్లదిగో, కృష్ణం కలయసఖి, మండూక శబ్దం, అన్నమాచార్య కీర్తన అంశాలను కళాకారులు ప్రద్యుమ్న, దర్శి, తీర్థ, భవ్య, అన్నపూర్ణ, దీపికా, మోక్షిత, మధుమిత, చార్వి, నిత్యశ్రీ, పావని మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. డాక్టర్ శ్రీకాంత్ ఎల్ ఎల్ బి , చైర్మన్ శ్రీ జగన్నాధ్ టెంపుల్ , మారేడ్పల్లి ముఖ్య అతిధిగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

కొత్తూరులో ఘనంగా ప్రారంభమైన చత్ మహాపర్వ్

హాజరై ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్





కొత్తూరు నవంబర్ 15 (ప్రజా జ్యోతి) ప్రకృతి మాతను,సూర్య భగవానుడిని ఆరాధించే అత్యంత పవిత్రమైన జాతీయ పండుగ 'చత్ పండుగని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. ఆదివారం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని ఛట్ పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ..సూర్యారాధనకు ప్రతీకగా నిలిచే ఈ మహాపర్వం ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ప్రధాని ఆకాంక్షించారు.ముఖ్యంగా బీహార్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలతో పాటు దేశ విదేశాల్లో స్థిరపడిన కోట్లాది మంది భక్తులు ఈ పండుగను అత్యంత భక్తిభావంతో జరుపుకుంటారని ఆయన అన్నారు.నదులు,జలాశయాల వద్ద ప్రత్యేక ఘాట్‌లను ముస్తాబు చేసి, సూర్యోదయం,సూర్యాస్తమయ వేళల్లో అర్ఘ్య ప్రధానం చేసేందుకు భక్తులు పెద్దఎత్తున తరలి వస్తారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,మాజీ కౌన్సిలర్ మాదారం నర్సింలు గౌడ్,సోమ్లా నాయక్, జె. శ్రీనివాస్ గౌడ్,నాయకులు సిటీ కేబుల్ వెంకటేష్,శివ చారి,జంగగళ్ల అనిల్,శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

తాండూరు రియాలిస్టేట్ వ్యాపారికి సేవరత్న అవార్డు

న్యూ ఢిల్లీలోని ఓ వేదికపై అవార్డును అందుకున్న శంకర్ యాదవ్

శంకర్ యాదవ్ ను సన్మానించిన బిఎస్ఏ వ్యవస్థాపకులు

నల్లా రాధ కృష్ణ





తాండూరు నవంబర్ 15 ప్రజా జ్యోతి :- వికారాబాద్ జిల్లా తాండూరు మండలం చెంగోల్ నివాసి ప్రముఖ రియాలిస్టేట్ వ్యాపారి శంకర్ యాదవ్ కు జాతీయ స్థాయి సేవ రత్న అవార్డు లభించింది. దీంతో న్యూ ఢిల్లీలోని ఓ వేదికపై బహుజన సాహితి అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు నల్లా రాధ కృష్ణ చేతుల మీదుగా అందజేశారు. అవార్డును అందజేసిన అనంతరం వేదికపై న శాలువాతో సన్మానించి మరిన్ని సేవకార్యక్రమాలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా శంకర్ యాదవ్ మాట్లాడుతూ తాను తాండూరు నియోజకవర్గంలో చేపట్టిన పలు సేవ కార్యక్రమాలకు గాను ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో గ్రామీణ ప్రజలకు మరిన్ని సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. తాండూరు నియోజకవర్గంలోని పలువురు అభిమానులు, ప్రజా ప్రతినిధులు, వ్యాపారస్తులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నియోజకవర్గం కన్వీనర్ కందుకూరు రాజ్కుమార్, తదితరులు ఉన్నారు.

ఘనంగా ముగిసిన దారూర్ జాతర మహోత్సవాలు

వివిధ రాష్ట్రాల నుంచి భారీగా తరలివచ్చిన భక్తజన సందోహం



దారూర్ నవంబర్ 15 (ప్రజా జ్యోతి) వికారాబాద్ జిల్లా దారూర్‌లో నిర్వహించిన జాతర మహోత్సవాలు ఆదివారంతో ఘనంగా ముగిశాయి. మూడు రోజుల పాటు జరిగిన ఈ జాతర ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా కొనసాగాయి. తెలంగాణతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో జాతర ప్రాంగణం జనసందోహంతో కిక్కిరిసిపోయింది. ప్రజా జ్యోతి రిపోర్టర్ సుందర్ రాజు కుటుంబీకులు దేవుని ప్రార్థనలు పాల్గొన్నారు జాతర సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. హైదరాబాద్‌తో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సేవా బృందాలు, పాఠశాలల ప్రతినిధులు జాతరలో పాల్గొని తమ సేవలను అందించారు. భక్తుల రాకతో జాతర ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. వివిధ ప్రాంతాల ప్రజలు ఒకే చోట చేరడంతో జాతర ఐక్యతకు, భక్తిభావానికి ప్రతీకగా నిలిచింది. నిర్వాహకులు చేపట్టిన ఏర్పాట్లతో జాతర మహోత్సవాలు విజయవంతంగా ముగిశాయి. ఆదివారం ముగింపు కార్యక్రమంతో జాతర ఉత్సవాలకు తెరపడింది.

కవితమ్మ నాయకత్వాన్ని అడ్డుకోవడం ఎవరి తరం కాదు

కవితమ్మపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై మేడి నరేష్ తీవ్ర విమర్శలు

బహుజనుల ఆశయాలను తాకట్టు పెట్టారని ఆరోపణ.. కవితమ్మ నాయకత్వంపై ధీమా

నల్గొండ : నల్గొండ జిల్లా నకరేకల్ నియోజకవర్గంలో లినకిరేకల్:లి తెలంగాణ రక్షణ సేన పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవితమ్మపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, బహుజనుల ఆశయాలు, అంబేద్కర్ సిద్ధాంతాలు, కాన్షీరామ్ స్ఫూర్తికి విరుద్ధంగా ఆయన వ్యవహరిస్తున్నారని తెలంగాణ రక్షణ సేన పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే అభ్యర్థి మేడి నరేష్ తీవ్రస్థాయిలో విమర్శించారు. రాజకీయ విమర్శలు చేసే ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు, గతంలో అనుసరించిన విధానాలను గుర్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా మేడి నరేష్ మాట్లాడుతూ.. కల్వకుంట్ల కవితమ్మ ఒక మహిళగా, ప్రజల సమస్యలపై పోరాడుతున్న నాయకురాలిగా ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందుకు తీసుకువస్తున్నారని అన్నారు. ఆమెకు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి బీఆర్ఎస్ నాయకులు అసహనానికి గురవుతున్నారని విమర్శించారు.

బహుజనుల ఆశయాలకు తూట్లు పొడిచారు

బహుజనుల ఐక్యత, సామాజిక న్యాయం, రాజకీయ సాధికారత కోసం పనిచేస్తామని చెప్పిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఇప్పుడు తన రాజకీయ వైఖరిని మార్చుకున్నారని మేడి నరేష్ ఆరోపించారు. బహుజన ఉద్యమాల ద్వారా ప్రజల్లో ఏర్పడిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడంలో విఫలమయ్యారని విమర్శించారు. అంబేద్కర్, కాన్షీరామ్ వంటి మహనీయుల ఆశయాలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం సరికాదన్నారు.

హరీష్ రావు ఆస్తులపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పాలి

హరీష్ రావు ఆస్తులు, అధికారంలో ఉన్న సమయంలో జరిగిన ఆర్థిక వ్యవహారాలపై ప్రశ్నలు లేవనెత్తితే వాటికి సమాధానాలు చెప్పాల్సిన బాధ్యత నాయకులపై ఉందని మేడి నరేష్ అన్నారు. ఆ ప్రశ్నల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఇతర నాయకులపై విమర్శలు చేయడం తగదన్నారు. తెలంగాణ రాష్ట్ర సంపద, ప్రజాధనం వినియోగంపై

కులమతాలకు అతీతంగా ఐకమత్యంతో ముందుకు సాగాలి -- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ నవంబర్ 15(ప్రజా జ్యోతి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గ శెట్టి బలిజ కులస్తుల ఆధ్వర్యంలో కార్తీక వనభోజన మహోత్సవం షాపూర్‌నగర్‌లోని హెచ్ఎంటీ కాలనీలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని హరిహర కళాభవన్‌లో అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి, శెట్టి బలిజ కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఇంతటి భారీ స్థాయిలో కార్తీక వనభోజన మహోత్సవాన్ని నిర్వహిస్తూ కులస్తులందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడం అభినందనీయమన్నారు. కులాలు వేరైనా మనుషులుగా మనమంతా ఒక్కటేనని, పరస్పర ప్రేమాభిమానాలు, సోదరభావం, ఐకమత్యంతో కలిసిమెలిసి జీవించాలని ఆకాంక్షించారు. నా యొక్క సహకారం ఎప్పటికీ ఉంటుందని తెలుపుతూ,సమాజ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవుతూ, ఐక్యతా భావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శెట్టి బలిజ సంఘం నాయకులు గుబ్బల రమణ, శ్రీనివాస్, సత్యనారాయణ, సింహాచలం, సుబ్రహ్మణ్యం, వీర్శెట్టి, సాగర్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో శెట్టి బలిజ కులస్తులు పాల్గొన్నారు...

ఎస్.బి.పల్లిలో సొంత స్థలాల్లో పార్టీ జెండాలు కట్టవద్దు

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విజ్ఞప్తి

ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మరోచోట జెండాలు ఏర్పాటు చేసుకోవాలని అన్ని పార్టీలకు సూచన





కొత్తూరు నవంబర్ 15 (ప్రజా జ్యోతి) కొత్తూరు మండలంలోని ఎస్ బి పల్లి గ్రామంలో గత కొంతకాలంగా ప్రజలు తమ సొంత స్థలాల్లో ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీల జెండాల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పందించారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన ఏషమోని బుచ్చమ్మ ఇంటి వద్ద ఉన్న కాంగ్రెస్ పార్టీ జెండాను మరో అనువైన ప్రదేశంలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.అదేవిధంగా గ్రామంలోని ఇతర రాజకీయ పార్టీల నాయకులు,కార్యకర్తలు కూడా ప్రజల సొంత స్థలాల్లో ఉన్న జెండాలను తొలగించి, పార్టీ జెండాలను వేరే అనువైన ప్రదేశాల్లో ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.ఏ పార్టీ వారైనా సరే ప్రజల సొంత స్థలాల్లో జెండాలు ఏర్పాటు చేసి వారిని ఇబ్బందులకు గురిచేయవద్దని, ప్రతి ఒక్కరి వ్యక్తిగత స్థలాల హక్కులను గౌరవించాలని ఆయన సూచించారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని అన్ని పార్టీల వారు సహకరించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోరారు.

తాడ్‌బండ్ హనుమాన్ ఆలయంలో అయ్యప్ప స్వాములకు నాల్గవ రోజు అల్పాహార వితరణ

ఎస్ జి ఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే శ్రీగణేష్





బోయిన్ పల్లి, నవంబర్ 15 (ప్రజా జ్యోతి): సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆధ్వర్యంలోని శ్రీగణేష్ ఫౌండేషన్ ద్వారా తాడ్‌బండ్ హనుమాన్ ఆలయంలో అయ్యప్ప స్వాములకు నాల్గవ రోజు అల్పాహార వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములకు ఎమ్మెల్యే శ్రీగణేష్ భక్తిశ్రద్ధలతో అల్పాహారం అందించి, వారి సేవలో భాగస్వాములయ్యారు. భక్తిభావంతో పాటు సేవా స్ఫూర్తిని చాటుతూ నిర్వహించిన ఈ కార్యక్రమం ఎంతో ఆసందాన్ని కలిగించిందని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ.. అయ్యప్ప స్వాముల ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. భక్తులకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు.అయ్యప్ప స్వాముల సేవలో భాగంగా గా+ఖీ ఫౌండేషన్ చేపడుతున్న ఈ అల్పాహార వితరణ కార్యక్రమం భక్తుల ప్రశంసలు అందుకుంది.

దోషిగూడ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

ముఖ్యఅతిథిగా హాజరైన ఉప సర్పంచ్ శంతన్ రెడ్డి



కొత్తూరు నవంబర్ 15 (ప్రజా జ్యోతి) కొత్తూరు మండలంలోని పెంజర్ల వార్డ్ సభ్యుడు అర్బన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కందూర్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప సర్పంచ్ శంతన్ రెడ్డి హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు.పలువురు గంధాన్ని తలపై పెట్టుకుని ఊరేగింపుగా వెళ్లి దర్గాలో సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భక్తులు పెద్ద సంఖ్యలో దర్గాకు చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు మామిడి భారతమ్మ,మంద మాధవి,ఆకలపల్లి మాధవి,దేశాల శారద,కె వేదంతా చారి,అర్బాస్, కటిక మై బుజ్జి,కట్నం రమాదేవి,డీలర్ రాజేందర్ రెడ్డి, దేశాల జైపాల్,సహదేవ్,మంద శ్రీను,షేక్ మొయినుద్దీన్ సన్స్ షేక్ హజోద్దీన్,షేక్ ఫకరోద్దీన్,షేక్ హాసినోద్దీన్,షేక్ మహబూబ్ సాబ్,షేక్ ఖాదిరుద్దీన్,షేక్ అఫ్రోజ్, తదితరులు పాల్గొన్నారు.

యాసంగిలో వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

కూరగాయలు, పశుగ్రాసం సాగుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహం

ఈ నెల 16లోపు రైతులు వివరాలు అందించాలి.. మండల వ్యవసాయ అధికారి అనురాధ



మొయినాబాద్: నవంబర్ 15 (ప్రజా జ్యోతి) ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులు, భూగర్భ జలాలు తగ్గుతున్న నేపథ్యంలో యాసంగి సీజన్‌లో వరి పంటకు బదులుగా కూరగాయలు, పశు గ్రాసం సాగు చేయాలని మండల వ్యవసాయ అధికారి పి. అనురాధ రైతులకు విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ ప్రిన్సిపల్ సెక్రటరీ, వ్యవసాయ శాఖ డైరెక్టర్, ఉద్యానవన శాఖ కమిషనర్ ఈ నెల 14న జారీ చేసిన సంయుక్త ఆదేశాల మేరకు మొయినాబాద్ మండలంలో ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. కూరగాయలు, పశుగ్రాసం సాగు చేయాలనుకునే రైతులు ఈ నెల 16వ తేదీ సోమవారం లోపు తమ వివరాలను గ్రామ పంచాయతీ కార్యదర్శి లేదా వార్డు అధికారుల ద్వారా సంబంధిత క్లస్టర్ ఏఈఓలకు అందజేయాలని సూచించారు. రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్, ఫోన్ నంబర్‌తో పాటు సాగు చేయదలచిన పంట విస్తీర్ణం, కూరగాయ విత్తనాలు, డ్రిప్, మల్చింగ్ షీట్ అవసరాల వివరాలను సమర్పించాలన్నారు. అలాగే ఒకేచోట 25 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేసే రైతులు సామూహిక సోలార్ ఫెన్సింగ్ కోసం నమోదు చేసుకోవాలని కోరారు. దీని ద్వారా అడవి పందులు, కోతుల బెడదను నివారించవచ్చన్నారు. సకాలంలో దరఖాస్తు చేసుకున్న రైతుల వివరాలను మాత్రమే ఎల్‌నినో యాక్షన్ ప్లాన్ యాసంగి-2026లో ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. మొయినాబాద్ క్లస్టర్ ఏఈఓ దీనా (6305920249), కేతిరెడ్డిపల్లి క్లస్టర్ ఏఈఓ కె. శ్రీనివాస్ (6305920250)లను సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అనురాధ కోరారు.

స్నేహితుల మధ్య ఘనంగా ఎల్ల దాసు బాబు జన్మదిన వేడుకలు

స్నేహబంధం, ఆత్మీయతల మధ్య ఆనందోత్సాహంగా పుట్టినరోజు వేడుకలు



బోయిన్ పల్లి, నవంబర్ 15 (ప్రజా జ్యోతి): బోయిన్‌పల్లి భవానీనగర్‌లో ఎల్ల దాసు బాబు జన్మదిన వేడుకలను ఆయన స్నేహితులు ఘనంగా నిర్వహించారు. స్నేహితుల మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.ఈ సందర్భంగా స్నేహితులందరూ కలిసి కేక్ కట్ చేసి ఎల్ల దాసు బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఒకరికొకరు కేక్ తినిపించుకుంటూ ఆప్యాయతలు పంచుకున్నారు. నవ్వులు, సరదాలు, సందడితో వేడుకలు ఆనందోత్సాహాల మధ్య సాగాయి.ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ.. “స్నేహానికన్న మిన్న లోకాన లేదురా” అనే మాటను గుర్తుచేస్తూ, జీవితంలో నిజమైన స్నేహానికి ఎంతో విలువ ఉంటుందని అన్నారు. కష్టసుఖాల్లో తోడుగా నిలిచే స్నేహితుల మధ్య ఇలాంటి వేడుకలు నిర్వహించుకోవడం మరింత సంతోషాన్నిస్తుందని తెలిపారు.ఆత్మీయతలు, అనురాగాలు, స్నేహబంధాల మధ్య ఎల్ల దాసు బాబు జన్మదిన వేడుకలు ఘనంగా ముగిశాయి. పేపర్ రూపంలో పంపగలరు ధన్యవాదాలు.

కేరళ బార్డర్‌కు చేరుకున్న జై శ్రీరామ్ పాదయాత్ర

భక్తిశ్రద్ధలతో పాదయాత్రలో పాల్గొంటున్న అయ్యప్ప స్వాములు



మొయినాబాద్: నవంబర్ 15 (ప్రజా జ్యోతి) జై శ్రీరామ్ నినాదాలతో భక్తిశ్రద్ధల మధ్య చేపట్టిన పాదయాత్ర కేరళ బార్డర్‌కు చేరుకుంది. ఆధ్యాత్మిక భావనతో, స్వామివారి ఆశీస్సుల కోసం భక్తులు ఉత్సాహంగా పాదయాత్ర కొనసాగిస్తున్నారు. ఈ పాదయాత్రలో అల్లం శ్రీనివాస్ రెడ్డి గురుస్వామి, పెండ్యాల సుమన్ గురుస్వామి, అజయ్ ముదిరాజ్, అశోక్ రెడ్డి స్వామి, శివ స్వామి, సాయి కార్తీక్, స్వస్తిక్ సాయి తదితరులు పాల్గొన్నారు. భక్తి, క్రమశిక్షణతో సాగుతున్న ఈ యాత్రలో స్వాములు జై శ్రీరామ్ నినాదాలు చేస్తూ తమ ఆధ్యాత్మిక యాత్రను కొనసాగించారు. అయ్యప్ప స్వాముల భక్తి కార్యక్రమం భక్తులలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది.

ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ కమిటీ సెక్రటరీగా వెంకట్ మేడిశెట్టికి బాధ్యతలు

నాపై నమ్మకం ఉంచిన నాయకులకు కృతజ్ఞతలు -- వెంకట్ మేడిశెట్టి



మేడిపల్లి (ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ కమిటీ సెక్రటరీగా తనకు బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ, పొలిటికల్ చైర్మన్ ఆగిరి వెంకటేష్‌కు బోడుప్పల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంకట్ మేడిశెట్టి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి కీలకమైన బాధ్యతలు అప్పగించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వెంకట్ మేడిశెట్టి మాట్లాడుతూ, తనకు అప్పగించిన బాధ్యతలను పదవిగా కాకుండా ఆర్యవైశ్య సమాజానికి సేవ చేసే గొప్ప అవకాశంగా భావిస్తున్నానని తెలిపారు. నాయకులు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఆర్యవైశ్య సమాజ అభ్యున్నతికి, సమాజంలో ఐక్యతను బలోపేతం చేయడానికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. అలాగే, ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, రాజకీయ రంగంలో సమాజానికి తగిన ప్రాతినిధ్యం లభించేలా తన వంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. తనకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర నాయకత్వానికి మరోసారి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మాక్‌డోవెల్ కాలనీలో రూ.10 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ప్రారంభం

మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం



మేడిపల్లి ప(ప్రజా జ్యోతి) : బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని బోడుప్పల్ డివిజన్ మాక్‌డోవెల్ కాలనీలో సుమారు రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ బొమ్మక్ బాలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా తోటకూర అజయ్ యాదవ్ మాట్లాడుతూ, కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రజలకు అవసరమైన కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఈ కమ్యూనిటీ హాల్ కాలనీ ప్రజలకు సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో బ్లాక్ జనరల్ సెక్రటరీ కొత్త కిషోర్ గౌడ్, బోడుప్పల్ డివిజన్ అధ్యక్షుడు బి. కళ్యాణ్, ఉపాధ్యక్షుడు పి. రవి, కాలనీ అధ్యక్షులు, కాలనీ సభ్యులు, స్థానిక నాయకులు మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

రాంపూర్ గ్రామంలో దొంగల స్వైర విహారం..!



తలకొండపల్లి,నవంబర్ 15 (ఆంధ్రజ్యోతి) తలకొండపల్లి మండలంలోని రాంపూర్ గ్రామంలో దొంగలు స్వైర విహారం చేశారు.పట్టపగలే,మధ్యాహ్నం ఇంట్లోకి చొరబడి భారీ చోరీకి పాల్పడ్డారు.గ్రామానికి చెందిన మాదు తిరుపతిరెడ్డి ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి దుండగులు చొరబడ్డారు.బీరువా పగులగొట్టి అందులో ఉన్న దాదాపు 4 తులాల బంగారం,15 తులాల పట్ట గొలుసులు,నగదు రూ.10,000 రూపాయలను ఎత్తుకెళ్లారు.ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులు బయటకు వెళ్లిన సమయంలోనే ఈ దొంగతనం జరిగింది.తిరిగి వచ్చి చూసేసరికి బీరువా బద్దలై ఉండటంతో కుటుంబ సభ్యులు షాక్ కు గురయ్యారు.వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.సంఘటనా స్థలానికి చేరుకున్న తలకొండపల్లి పోలీసులు పరిశీలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.క్లూస్ టీమ్,వేలిముద్రల నిపుణులు ఆధారాలు సేకరించారు.చుట్టుపక్కల సీసీ కెమెరాల ఫుటేజ్ ను పరిశీలిస్తున్నారు.పగటిపూటే చోరీ జరగడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు.గ్రామంలో పోలీస్ పెట్రోలింగ్ పెంచాలని,దొంగలను త్వరగా పట్టుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ముత్యాలమ్మ దేవత నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన....

మహోత్సవాలకు ఎమ్మెల్యే ఎలేటి మహేశ్వర్ రెడ్డి వారికి ఆహ్వానం.



ఆదిలాబాద్ :- నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం యాకర్‌పల్లి గ్రామంలో నవంబర్ 27 నుండి 29 వరకు జరగనున్న శ్రీ ముత్యాలమ్మ దేవత నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన మరియు ప్రారంభోత్సవ మహోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే శ్రీ ఎలేటి మహేశ్వర్ రెడ్డి గారిని గ్రామస్తులు సాదరంగా ఆహ్వానించారు.ఆదివారం నాడు ఎమ్మెల్యే గారిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కాల్వ నరేష్, ఉపసర్పంచ్ శ్రీకాంత్, మేకల చంద్రశేఖర్, మేకల నవీన్‌తో పాటు పలువురు గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

గౌతమ్ నగర్‌లో ఉచిత వైద్య శిబిరం...

కూకట్పల్లి : కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని ఫతేనగర్ గౌతమ్ నగర్‌లోని డాక్టర్



బి.ఆర్. అంబేద్కర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి బీజేపీ సీనియర్ నాయకులు కాంచి మహేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బాలానగర్, చింతల్‌లోని ఆర్.ఎన్.సి. హాస్పిటల్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సి. రమేష్ ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కశేచి మహేందర్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడంలో ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు, అవసరమైన వైద్య సేవలను అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన డాక్టర్ సి. రమేష్‌తో పాటు సొసైటీ ప్రతినిధులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రఘు బట్టా రాధేశ్యామ్, సొసైటీ అధ్యక్షులు భరత్, జనరల్ సెక్రటరీ సంతోష్, ఉపాధ్యక్షులు ఆకాష్, జాయింట్ సెక్రటరీ సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ పోటీల్లో చిన్నారుల ప్రతిభ...

చిల్డ్రన్స్ డే సందర్భంగా టోర్నమెంట్ విజేతలు...

కూకట్పల్లి : చిల్డ్రన్స్ డే సందర్భంగా హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని ఎస్ఎల్‌వీ ప్రో బ్యాడ్మింటన్ అకాడమీలో నిర్వహించిన బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో చిన్నారులు ప్రతిభ కనబరిచారు. అండర్-11, అండర్-9 విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో క్రీడాకారిణులు ఉత్సాహంగా పాల్గొని విజయాల కోసం పోటీపడ్డారు.



అండర్-11 సింగిల్స్ విభాగంలో లాసిని విజేతగా నిలిచింది. డబుల్స్ విభాగంలో లాసిని, ఫాతిమా జోడీ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా, మేధస్వి, ఆద్య జోడీ రన్నరప్‌గా నిలిచింది. అదేవిధంగా అండర్-9 డబుల్స్ విభాగంలో జెస్సికా, తోషిత జోడీ విజేతలుగా నిలవగా, అన్వినీ, జస్విత జోడీ ద్వితీయ స్థానాన్ని సాధించింది. చిన్నారుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకు, వారిలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు నిర్వహించిన ఈ పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి. విజేతలుగా నిలిచిన క్రీడాకారిణులను నిర్వాహకులు అభినందించారు.

కూకట్పల్లి పాత శివాలయంలో నేటి నుండి అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్రమం ప్రారంభం...

కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు తనయుడు మాధవరం సందీప్ రావుల ఆధ్వర్యంలో 41 రోజులపాటు నిరంతరం భిక్ష కార్యక్రమం...



కూకట్పల్లి : కూకట్పల్లిలోని పాత శివాలయంలో సోమవారం నుండి అయ్యప్ప స్వాములకు మధ్యాహ్న బిక్ష కార్యక్రమం ప్రారంభించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాకులు తెలియజేశారు. కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఆయన తనయుడు మాధవరం సందీప్ రావుల నేతృత్వంలో 41 రోజులపాటు నిరంతరం మధ్యాహ్నం బిక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కూకట్పల్లి పరిసర ప్రాంతాలకు చెందిన అయ్యప్ప స్వాములు స్థానికంగా ఏర్పాటు చేసిన భిక్ష కార్యక్రమంలో పాల్గొని స్వీకరించాలని వారు తెలియజేశారు.

ఎన్నికల హామీని నిలబెట్టుకున్న 9వ వార్డు కౌన్సిలర్ ముదిగొండ ప్రభాకర్ యాదవ్

ఆడపిల్ల వివాహానికి రూ.31 వేల ఆర్థిక సాయం అందజేత



మొయినాబాద్: నవంబర్ 15 (ప్రజా జ్యోతి) ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ 9వ వార్డు కౌన్సిలర్ ముదిగొండ ప్రభాకర్ యాదవ్ తన ప్రత్యేకతను చాటుకుంటున్నారు. ఎన్నికల సమయంలో ప్రతి ఆడపిల్ల వివాహానికి కళ్యాణ లక్ష్మి పథకం తరహాలో రూ.31 వేల ఆర్థిక సహాయం అందిస్తానని ఇచ్చిన హామీ మేరకు మరో కుటుంబానికి అండగా నిలిచారు. యెన్కెపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు ముదిగొండ సిద్ధేష్, మాధవి దంపతుల ప్రథమ పుత్రిక మమత వివాహం సందర్భంగా రూ.31,000 నగదు బహుమతిని అందజేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం వివాహానికి ఆర్థిక సహాయం అందించడం పట్ల కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ ముదిగొండ ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చడమే తన లక్ష్యమని తెలిపారు. అర్హులైన ప్రతి ఆడపిల్ల వివాహానికి తన వంతు ఆర్థిక సహాయం అందిస్తూ కుటుంబాలకు అండగా ఉంటానని పేర్కొన్నారు. ప్రజా సేవే లక్ష్యంగా, సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తానని తెలిపారు. మాట ఇవ్వడం గొప్పకాదని, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే నిజమైన నాయకత్వమని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఆడపిల్లల వివాహాలకు ఆర్థికంగా అండగా నిలుస్తున్న కౌన్సిలర్ ముదిగొండ ప్రభాకర్ యాదవ్‌ను పలువురు అభినందించారు.

రెడ్డి కార్తీక మాస వనభోజన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ నవంబర్ 15(ప్రజా జ్యోతి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కౌసల్య కాలనీలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రెడ్డి కార్తీక మాస వనభోజనాల కార్యక్రమానికి సంఘం సభ్యుల ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సంఘం సభ్యులు హన్మంత్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ...కార్తీక మాసంలో వనభోజనాలు నిర్వహించడం మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. ఇలాంటి ఆత్మీయ కార్యక్రమాలు సమాజంలోని ప్రజలందరినీ ఒకచోట చేర్చి, పరస్పర ఐక్యత, సోదరభావం, ఆత్మీయతను పెంపొందిస్తాయని తెలిపారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి ఉండాలని, మన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డిసిసి జనరల్ సెక్రెటరీ రాజి రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కొలన్ జీవన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సత్తి రెడ్డి, రెడ్డి సంఘం ప్రతినిధులు, కాలనీ పెద్దలు, యువకులు, మహిళలు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రక్త దానం... మరొకరికి ప్రాణదానం : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ లి



కుత్బుల్లాపూర్ నవంబర్ 15(ప్రజా జ్యోతి) సీఎంసీ కొంపల్లి సర్కిల్ దూలపల్లి గంగస్తాన్ లో దూలపల్లి సేవా స్ఫూర్తి సంస్థ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సహకారంతో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... మనం చేసే రక్తదానం, ఆపదలో ఉన్న మరొకరికి ప్రాణదానమని అన్నారు. ఆరోగ్యవంతంగా ఉన్న ప్రతీ ఒక్కరూ రక్తదానం చేయడం వల్ల వారు ఆరోగ్యంగా ఉండడంతో పాటు ఆపదలో ఉన్న మరొకరికి ప్రాణదానం చేసినట్టు అవుతుందన్నారు. అనంతరం రక్తదానంలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో దూలపల్లి సేవా స్ఫూర్తి సంస్థ ఫౌండర్ అర్జున్, సభ్యులు చందు, సత్యనారాయణ, రాజు, సాగర్ బాబు, ప్రసన్న, జయలక్ష్మీ, మాజీ ప్రజా ప్రతినిధులు మరియు నాయకులు గంగయ్య నాయక్, చింతల దేవేందర్ యాదవ్, గంగయ్య నాయక్, బూర్గుబావి సత్యనారాయణ, డప్పు కిరణ్, మధుసూధన్, యాదగిరి, మహేష్, రఘునాథ్, ప్రవీణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

ఆరోగ్యం.. మన చేతుల్లోనే!



చిన్నచిన్న జాగ్రత్తలే... పెద్ద ఆరోగ్యానికి బాట!

ఆరోగ్యానికి ముఖ్యమైన అలవాట్లు

- ✔ ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయండి.
- ✔ పండ్లు, కూరగాయలు ఎక్కువగా తినండి.
- ✔ తగినంత నీరు తాగండి.
- ✔ పొగాకు, మద్యానికి దూరంగా ఉండండి.
- ✔ పరిపూర్ణ నిద్ర తీసుకోండి.



సరైన ఆహారమే ఆరోగ్య రహస్యం

- పెచ్చికూరలు, పండ్లు, గింజలు ఆహారంలో భాగం చేసుకోండి.
- అధికంగా వేయించిన, కొవ్వు పదార్థాలు తినకండి.
- ఉప్పు, చక్కెర పరిమితంగా వాడండి.
- సంతులిత ఆహారం తీసుకోవడం ద్వారా అనేక వ్యాధులను దూరం చేయవచ్చు.




ఈ వ్యాధులపై జాగ్రత్త

- మధుమేహం నియంత్రణలకు ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామం అవసరం.
- రక్తపోటు ఉన్నవారు ఉప్పు తగ్గించాలి.
- గుండె ఆరోగ్యానికి నడక చాలా మంచిది.
- శ్వాస సంబంధిత వ్యాధుల నుంచి రక్షణకు మాస్క్, ప్రరిశుభ్రత పాటించాలి.



మానసిక ఆరోగ్యం కూడా ముఖ్యం

- ✔ బాధలు, ఒత్తిడిని దూరం పెట్టండి.
- ✔ ధ్యానం, యోగా చేయండి.
- ✔ సానుకూల ఆలోచనలు అలవాటు చేసుకోండి.
- ✔ కుటుంబంతో సమయం గడపండి.



జబ్బులు రాకుండా ఉండాలంటే..


- ✔ చేతులు శుభ్రంగా కడుక్కోవాలి.
- ✔ తాగునీటిని మరిగించి మాత్రమేతాగాలి.
- ✔ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి.
- ✔ వర్షాకాలంలో జాగ్రత్తలు పాటించాలి.



గుర్తుంచుకోవాల్సిన ముఖ్యమైనది

- ★ నియమిత ఆరోగ్య పరీక్షలు చేయించుకోండి.
- ★ అనారోగ్య లక్షణాలు కనిపిస్తాసే వైద్యుడిని సంప్రదించండి.
- ★ ఆరోగ్యంపై అవగాహన పెంచుకోండి.
- ★ ఆరోగ్యంగా ఉండడం మన బాధ్యత!





ప్రశాంత్ నీల్ హారర్ థ్రిల్లర్ '418'ను

థియేటర్లలో మిస్సయ్యారా?

టాలీవుడ్ టాప్ బ్యానర్లలో ఒకటైన మైత్రీ మూవీ మేకర్స్ కాంపౌండ్ నుంచి వచ్చిన చిత్రం 418 . హారర్ జోనర్‌లో తెరకెక్కిన ఈ చిత్రంలో పతంగ్ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఇంటర్నెట్, సోషల్ మీడియా పర్సనాలిటీ ప్రీతి పగడాల లీడ్ రోల్‌లో నటించగా.. చరణ్ లక్కరాజు, సూర్య రాజ్ కీలక పాత్రలు పోషించారు. ప్రశాంత్ నీల్ సమర్పణలో తెరకెక్కిన ఈ మూవీని కీర్తన్ నాదగౌడ డైరెక్ట్ చేశారు. అక్టోబర్ 26న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలై ఈ చిత్రానికి మిక్స్‌డ్ రివ్యూస్ రాబట్టుకుంది. అయితే థియేటర్లలో ఈ సినిమాను మిస్సయిన వారి కోసం ఆసక్తికర అప్‌డేట్ వచ్చేసింది. 418 ఇక ఓటీటీలోనూ సందడి చేయనుంది. పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లో నవంబర్ 19 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ మూవీ పలు ప్రధాన భారతీయ భాషల్లో అందుబాటులో ఉండనుంది. మరి ఓటీటీలో ఈ చిత్రానికి ఎలాంటి స్పందన వస్తుందనేది ఆసక్తికరంగా మారింది. ఈ చిత్రం సూర్య రాజ్, శషాంక్ పాటిల్, రమేశ్ ఇందిర ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. దినేశ్ దినకరన్, సినిమాటోగ్రఫర్‌గా పనిచేసిన ఈ చిత్రానికి వెంకీ జీజీ మ్యూజిక్ కంపోజర్‌గా వ్యవహరించాడు.

ప్రశ్నిస్తే.. రాజకీయ ముద్ర వేస్తారా?



విశాఖపట్నంలో పట్టణీకరణ పేరుతో కొండలను తవ్వుతుండటంపై టాలీవుడ్ హీరోయిన్ చాందిని చౌదరి ఇటీవల ఆవేదన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. అయితే ఆమె అభిప్రాయంపై కొందరు నెటిజన్లు విమర్శలు, ట్రోల్స్‌కు దిగారు. ఈ నేపథ్యంలో తాజాగా చాందిని ఓ వీడియోను విడుదల చేస్తూ ట్రోలర్స్‌కు తనదైన శైలిలో సమాధానమిచ్చారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. 'ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఒక్కరికీ తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేసే హక్కు ఉండాలి. మనకు బాధ కలిగించే విషయం ఏదైనా జరిగినప్పుడు మర్యాదపూర్వకంగా, గౌరవంగా మన ఆలోచనలను, భావోద్వేగాలను వ్యక్తపరిచే స్వేచ్ఛ ఉండాలి. ఒక సాధారణ పౌరురాలిగా తన అభిప్రాయాన్ని వెల్లడిస్తే దానికి రాజకీయ రంగు పులమడం సరికాదు. గతంలో జరిగినా.. ప్రస్తుతం జరుగుతున్నా.. ఏ విషయంపైనైనా పౌరులుగా స్పందించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుంది. ఒకరి అభిప్రాయాలను తమకు అనుకూలంగా మార్చుకుని, రాజకీయ అనుబంధాలు అంటగడుతూ విమర్శలు చేయడం సరైన పద్ధతి కాదు' అని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.

సోనాక్షి సిన్హా మార్ఫింగ్ ఫొటోల వివాదం.. నిందితుడికి ఊరటనిచ్చిన ముంబై కోర్టు

నటి సోనాక్షి సిన్హా మార్ఫింగ్ ఫోటోల కేసులో ఢిల్లీలో అరెస్టయిన ఆర్యన్ దీపక్ జైన్‌ను ముంబై కోర్టు విడుదల చేసింది. సరైన అరెస్ట్ నిబంధనలు, బీఎన్ఎస్ఎస్ చట్ట నిబంధనలను పోలీసులు పాటించకపోవడంతో ఈ అరెస్ట్ అక్రమమని మేజిస్ట్రేట్ స్పష్టం చేసింది. సోనాక్షి సిన్హా ఫిర్యాదు మేరకు ముంబైలోని బాంద్రా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా, పోలీసులు ఢిల్లీలోని షహద్రా ప్రాంతంలో ఆర్యన్ దీపక్ జైన్‌ను అదుపులోకి తీసుకుని ముంబైకి తీసుకువచ్చారు. అయితే, నిందితుడిని ముంబైకి తీసుకువచ్చే ముందు ఢిల్లీలోని స్థానిక మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చడంలో పోలీసులు విఫలమయ్యారని కోర్టు గుర్తించింది. ఏడు సంవత్సరాల వరకు శిక్ష పడే అవకాశం ఉన్న కేసుల్లో బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 35(1)(ఎ) ప్రకారం తప్పనిసరిగా పాటించాల్సిన నిబంధనలను, అరెస్ట్ కారాణన్ని నమోదు చేయడంలో దర్యాప్తు అధికారులు విఫలమయ్యారని న్యాయస్థానం పేర్కొంది. కేవలం దర్యాప్తు అవసరం అనే సాకుతో చట్టపరమైన రక్షణలను విస్మరించి ఎవరినీ నిర్బంధించలేమని తేల్చిచెప్పిన మేజిస్ట్రేట్, నిందితుడిని తక్షణమే విడుదల చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు.





అల్లు అర్జున్ నుంచి 'రాకా' అప్‌డేట్స్ వస్తాయా అభిమానుల్లో భారీ అంచనాలు!

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ముఖ్యంగా కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'రాకా'పై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాకు సంబంధించిన వివరాలను మేకర్స్ ఇప్పటివరకు చాలా గోప్యంగా ఉంచుతున్నారు. దీంతో బన్నీ అభిమానులు ఎప్పుడెప్పుడు కొత్త అప్‌డేట్స్ వస్తాయా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా అల్లు అర్జున్ పాల్గొనబోతున్న ఓ సినిమా ఈవెంట్‌పై అందరి దృష్టి పడింది. తాజాగా అల్లు అర్జున్ హైదరాబాద్‌లో జరగనున్న 'ఆకాశంలో ఒక తార' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో ఐకాన్ స్టార్ ఏం మాట్లాడబోతున్నారు? సినిమాకు సంబంధించి ఎలాంటి విశేషాలు పంచుకోబోతున్నారు? అనే ఆసక్తి నెలకొంది. అయితే ఈ ఈవెంట్‌కు హాజరవుతున్న బన్నీ నుంచి తమ అభిమాన చిత్రాలకు సంబంధించిన అప్‌డేట్స్ కూడా వస్తాయని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. ముఖ్యంగా అట్లీ దర్శకత్వంలో రూపొందుతున్న 'రాకా' సినిమా గురించి అల్లు అర్జున్ ఏదైనా కీలక విషయం వెల్లడిస్తారా? షూటింగ్‌కు సంబంధించిన విశేషాలను పంచుకుంటారా? అనే చర్చ సోషల్ మీడియాలో మొదలైంది. అల్లు అర్జున్, అట్లీ కాంబినేషన్‌లో వస్తున్న 'రాకా'పై మొదటి నుంచే భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌పై సినీ అభిమానుల్లో విపరీతమైన ఆసక్తి నెలకొంది. అట్లీ తన సినిమాల్లో చూపించే గ్రాండ్ విజువల్స్, భారీ యాక్షన్ సన్నివేశాలు, కమర్షియల్ ఎలిమెంట్స్‌కు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. ఇప్పుడు ఆయన అల్లు అర్జున్‌ను ఏ తరహా పాత్రలో చూపించబోతున్నారనేది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్‌లో అల్లు అర్జున్ పూర్తిగా నిమగ్నమై ఉన్నారు. అయితే కథ, పాత్రలు, ఇతర నటీనటుల వివరాల విషయంలో చిత్ర బృందం పెద్దగా సమాచారం బయటకు వెల్లడించడం లేదు. దీంతో అభిమానులు ప్రతి చిన్న అప్‌డేట్ కోసం ఎదురుచూస్తున్నారు. మరోవైపు అల్లు అర్జున్ తదుపరి ప్రాజెక్ట్ 'ఏఏ23'పై కూడా అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. కోలీవుడ్ దర్శకుడు లోకేష్ కనగరాజ్‌తో బన్నీ ఈ సినిమా చేయబోతుండటంతో అంచనాలు మరింత పెరిగాయి. లోకేష్ తనదైన యాక్షన్ కథలు, ప్రత్యేకమైన మేకింగ్ స్టైల్‌తో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు సంపాదించుకున్నారు. ఇప్పుడు అల్లు అర్జున్, లోకేష్ కనగరాజ్ కలయికలో ఎలాంటి సినిమా రాబోతోంది? ఇది పూర్తిస్థాయి యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతుందా? అనే ప్రశ్నలు అభిమానులను వెంటాడుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో 'ఏఏ23' గురించి కూడా బన్నీ ఏదైనా ఆసక్తికరమైన విషయం వెల్లడిస్తారని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V.